# 17న 'అక్కినేని' పురస్కారాలు

**ప్రజాశక్తి-ఖైరతాబాద్**

అక్కినేని ఫౌండేషన్ ఆఫ్ అమెరిక ఆధ్వర్యంలో ఈ నెల 17న కృష్ణ జిల్లా గుడివాడలో ఏఎస్ఆర్ కళాశాలలో అక్కినేని అంతర్జాతీయ పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ తోటకూరి ప్రసాద్ పేర్కొన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అక్కినేని జీవితం యువతకు స్ఫూర్తి కావాలన్న లక్ష్యంతో అత్యంత వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై సత్కరిస్తారన్నారు. వీటితో పాటు యర్లగడ్డ లక్ష్మిప్రసాద్ తీర్చిదిద్దిన అక్కినేని నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించి అక్కినేని పేరుపై ఉన్న వెబ్‌సైట్ ను ఆవిష్కరిస్తారని తెలిపారు. 9 విభాగాల్లో ఎంపిక చేసిన వారికి ఈ అవార్డుల్ని అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినేని కుటుంబ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు.